మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 193 01 సోమవారం, జనవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-



## విద్యా మండలి లో పాతవారినే
# కొనసాగించండి



హైదరాబాద్:డిసెంబర్ 31(మరో ఉదయం)

తెలంగాణ ఉన్నత విద్య మండలిపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజుల పాటు పాత వాళ్లనే చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా కొనసా గించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.కొత్త వారిని నియమించే వరకు లింబాద్రి, వెంకట రమణ లను కొనసాగించాలని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేసింది.కాగా గత ప్రభుత్వంలో నియమించబడిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిం చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వారిని నెల రోజుల కిందట వివిధ కార్పొరేషన్లు, నామినేషన్ల పదవికాలం పొడిగింపు రద్దు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకు న్నారు.అయితే ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించాల్సిన సమయంలో ఉన్నత విద్య మండలి చైర్మన్, వైఎస్ చైర్మన్‌లు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## దేశ బిడ్డలకు మెడల్స్ కంటే
# ఆత్మగౌరవమే ముఖ్యం
## : వినేష్ ఫొగట్ ఉదంతంపై రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ :డిసెంబర్ 31(మరో ఉదయం

రెండుసార్లు వరల్డ్ చాంపియన్‌షిప్ మెడల్స్ గెలుచుకున్న రెజ్లర్ వినేష్ ఫొగట్ ఖేల్ రత్న, అర్జున అవార్డ్‌ను తిరిగి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికకు నిరసనగా వినేష్ ఫొగట్ అవార్డులను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు.ఈ దేశ బిడ్డలకు ఆత్మ గౌరవం ముఖ్యమని, ఆ తర్వాతే ఏ మెడల్స్ అయినా గౌరవమైనా అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ఈ ధీర వనితల కన్నీళ్ల కంటే ప్రకటిత బాహుబలి నుంచి పొందిన రాజకీయ లబ్ధి అధికమా అని రాహుల్ ప్రశ్నించారు.ప్రధాని దేశానికి సంరక్షకుడని, ఆయన నుంచి ఇలాంటి అమానవీయతను చూడటం బాధాకరమని రాహుల్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. కాగా సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఎన్నికవడం పట్ల పలువురు రెజ్లర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తూ తమ మెడల్స్‌ను వెనక్కి ఇచ్చేస్తున్న సంగతి తెలిసిందే.

## ఓడిపోయిన నేతలతో
# రిబ్బన్ కటింగ్ లు చేయిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు

నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ తప్పుతున్నారని వ్యాఖ్యలు

ఓడిపోయిన నేతలు 'అభయహస్తం'

దరఖాస్తులు పంచుతున్నారని ఆరోపణ




డిసెంబర్ 31(మరో ఉదయం

తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓడిపోయిన నేతలతో రిబ్బన్ కటింగ్ లు చేయిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

ప్రజాపాలన పేరుతో నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ తప్పుతున్నారని వ్యాఖ్యానించారు. కొమరవెల్లి ఉత్సవాల సమీక్ష సందర్భంగా ఓడిపోయిన నేతను కలెక్టర్ పక్కన కూర్చోబెట్టుకోవడం ఏంటని హరీశ్ రావు ప్రశ్నించారు. నర్సాపూర్ లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని కాదని ఓడిపోయిన నేతనే 'అభయహస్తం' దరఖాస్తులు పంచుతున్నారని ఆరోపించారు. ఇక, ఫిబ్రవరి నెలాఖరులో పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, కోడ్ అమల్లోకి వస్తే ఆరు గ్యారెంటీల అమలు సందేహాస్పదం కానుందని అన్నారు. అలాకాకుండా, గ్యారెంటీలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుని జీవోలు విడుదల చేస్తే కోడ్ వచ్చినా అమలుకు ఎలాంటి ఇబ్బంది ఉందని హరీశ్ రావు సూచించారు. ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ సర్కారు ఏం చేసినా ఫిబ్రవరి 20 లోపే చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# నెటిజన్ ఆలోచనతో ఏకీభవిస్తున్నా

కేసీఆర్ 32 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాడన్న నెటిజన్

32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకుని ఉంటే బాగుండేదని ట్వీట్

ఆ నెటిజన్ సూచన ఉత్తమమైనదన్న కేటీఆర్

ఆ యూట్యూబ్ చానళ్లతో అసత్య ప్రచారాన్ని ఎదుర్కోగలిగే వారమని వెల్లడి



డిసెంబర్ 31(మరో ఉదయం

రాష్ట్రంలో తాము ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినా ఓడిపోయామన్న భావన బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. కేసీఆర్ తెలంగాణలో 32 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడానికి బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకుని ఉంటే బాగుండేదని ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. దీనిపై కేటీఆర్ స్పందించారు. ఆ నెటిజన్ చేసిన సూచన ఉత్తమమైనదని, అతడి ఆలోచనతో తాను ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. కనీసం కేసీఆర్ పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఆ 32 యూట్యూబ్ చానళ్లు ఉపయోగపడేవని ఆ నెటిజన్ అభిప్రాయ పడ్డాడని, ఆలోచిస్తుంటే ఆ నెటిజన్ అభిప్రాయం సబబుగానే కనిపిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. 32 యూట్యూబ్ చానల్స్ పెట్టుకుని ఉంటే దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడం సులభమయ్యేదని అభిప్రాయపడ్డారు.

## 2024లో శిశుపాలుడిని
# సాగనంపుదామని పిలుపు

తెలుగు ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరాది ఘడియలు

శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేసిన చంద్రబాబు

కొత్త సంకల్పంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామంటూ ప్రకటన

డిసెంబర్ 31(మరో ఉదయం

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆశలతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు తావులేని రాష్ట్రం కావాలి అంటూ ఆకాంక్షిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. శతాధిక తప్పిదాల శిశుపాలుడిని 2024లో ఓటు అనే సుదర్శన చక్రం ప్రయోగించి సాగనంపుదాం అని పిలుపునిచ్చారు.

### తెలుగు ప్రజలకు వందనం!అభివందనం!!

కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం ఆనవాయతీ. గతించిన కాలం దుర్భరంగా ఉన్నప్పుడు ఆ చేదు జ్ఞాపకాలు త్వరగా మరచిపోవాలని, అలాంటి రోజులు మళ్లీ వెంటాడకుండా జాగ్రత్త పడాలని, మంచి రోజుల కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని నూతన సంవత్సర ఆరంభంలో సంకల్పిస్తాం. నాలుగున్నరేళ్ళ నరకానికి పరాకాష్ఠను 2023లో ప్రత్యక్షంగా అనుభవించాం... భరించాం! "ఒక్క అవకాశం" అని ప్రాధేయపడితే నమ్మి, అర్హత లేని వారిని అందలమెక్కిస్తే జరిగిన నష్టాన్ని మనమందరం కళ్లారా చూశాం. అందుకే ఒక కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. నూతన సంవత్సరంలో హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు, అమానుషానికి తావులేని ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేద్దామని ప్రతిన పూనుదాం. శతాధిక తప్పిదాల శిశుపాలుడిని 2024లో ఓటు అనే సుదర్శన చక్రం ప్రయోగించి సాగనంపేందుకు తెలుగు సోదర, సోదరీమణులు సిద్ధం కండి. ప్రతి తెలుగువాడిని నిపుణతగల విశ్వమానవుడిగా తీర్చిదిద్దే బృహత్కార్యానికి నాంది పలుకుదాం. విశ్వ వినువీధుల్లో తెలుగుజాతి జయపతాక రెపరెపలాడిద్దాం. భరతజాతి సమృద్ధికి మనవంతు చేయూతనిద్దాం. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై సాగే సుపరిపాలన కోసం, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం మనం సమగ్ర పథక రచన చేస్తున్న సంగతి మీ అందరికీ తెలుసు. ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీలతో తొలివిడత మ్యానిఫెస్టో విడుదల చేశాము. మలివిడతగా



'తెలుగుదేశం', 'జనసేన' కలిసి రాష్ట్ర దశ, దిశ మార్చివేసే సమగ్ర మ్యానిఫెస్టోను త్వరలోనే ప్రకటించబోతున్నాం. నూతన సంవత్సరంలో మరో నూరు రోజుల్లో ఆటవిక పాలన నుండి తెలుగు ప్రజలకు విముక్తి కల్పిస్తానని హామీ ఇస్తున్నాను. తెలుగు జాతిని, తెలుగు ఖ్యాతిని ఏ శక్తి అడ్డుకోకుండా చూసే పూచీ నాది. రండి! కలిసి రండి !! పేదరికానికి, అసమానతలకు తావులేని నవశకానికి నాంది పలుకుదాం!! కొత్త సంవత్సరం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు, సిరిసంపదలు, శాంతి భద్రతలు, ఆయురారోగ్యాలు నింపాలని మనసారా కోరుకుంటూ....శుభాకాంక్షలతో... మీ నారా చంద్రబాబు నాయుడు" అంటూ చంద్రబాబు తన ప్రకటనలో పేర్కొన్నారు.

## కొలికిపూడి శ్రీనివాసరావు పట్ల జగన్ రెడ్డి వేధింపులు
# దుర్మార్గం




కొలికిపూడి శ్రీనివాసరావుకు సీఐడీ నోటీసులు

ప్రజల గొంతుకలను అణచివేస్తున్నారన్న అచ్చెన్నాయుడు

జగన్ అవినీతిని ప్రశ్నించడమే నేరమా? అంటూ వ్యాఖ్యలు

డిసెంబర్ 31(మరో ఉదయం

ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు, దళిత నేత కొలికపూడి శ్రీనివాసరావును సీఐడీ పేరుతో జగన్ రెడ్డి వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై స్పందిస్తున్న దళిత ఉద్యమ నేతపై వేధింపులకు పాల్పడటం జగన్ రెడ్డి దమనకాండకు నిదర్శనం అని విమర్శించారు. ప్రజల గొంతులను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. "నోటీసులిచ్చేందుకు హైదరాబాద్ లోని కొలికపూడి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన సీఐడీ అధికారులు... ఆయన కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించారు. 11 ఏళ్ల పాపకు నోటీసులిస్తామని బెదిరించడం అమానవీయం. నియంతలు పాలిస్తున్న దేశాల్లో కూడా ఇంతటి క్రూరత్వం లేదు. కొలికపూడి నివాసానికి విజిటర్స్ గా వచ్చిన సీఐడీ అధికారులు నానా బీభత్సం సృష్టించారు.కొలికపూడి చేసిన తప్పేంటి? ప్రజాసమస్యలు, జగన్ రెడ్డి అవినీతి, అరాచకాన్ని ప్రశ్నించడమే నేరమా? చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలన్న జగన్మోహన్ రెడ్డిని ఏం చేయాలి? ప్రశ్నించేవారిని చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారు. మరో వంద రోజుల్లో జగన్ రెడ్డిని ప్రజలు తరిమివేయడం ఖాయం" అంటూ అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

# నల్గొండ నూతన ఎస్పీ గా చందనా దీప్తి



**నల్లగొండ మరో ఉదయం ప్రతినిధి:**

నల్గొండ జిల్లా నూతన ఎస్పీగా చందనా దీప్తి నియామకమయ్యారు. ఆమెను నల్గొండ జిల్లా ఎస్పీగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఉత్తర్వులు జారీ చేసింది ఇక్కడ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అపూర్వరావును రాష్ట్ర ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇంచార్జ్ గా నియమించారు

# మెదక్ , చేగుంట మండల ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన...

## మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు భాగ్యరాజ్..

**మరో ఉదయం( ప్రతినిధి, న్యూస్):-డిసెంబర్31**



మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు భాగ్యరాజు మెదక్ జిల్లా ప్రజలకు, చేగుంట మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు భాగ్యరాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని భాగ్యరాజ్ తెలిపారు.

# కొల్చారం మండల ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన..

## సీనియర్ జర్నలిస్టు గామని జైపాల్....

**కొల్చారం, ( మరో ఉదయంన్యూస్ ):-డిసెంబర్31**



మెదక్ జిల్లా, కొల్చారం మండలం సీనియర్ జర్నలిస్ట్ గామని జైపాల్ కొల్చారం మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు గామని జైపాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని జైపాల్ తెలిపారు.

# పరిగి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ... రఫీ కృష్ణ

**మరో ఉదయం( ప్రతినిధి, న్యూస్):-డిసెంబర్31**



నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు రఫీ . కృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రఫీ .కృష్ణ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్,డిసెంబర్ 31(మరో ఉదయం:**

మాజీ మంత్రి, రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 7 లక్షల రూపాయల చెక్కులను ఆరుగురు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉంటారని, పేదల సంక్షేమం కోసమే నవరత్నాల పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, మోకా కృష్ణంరాజు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన బండి రమేష్

## ప్రజల మధ్యలో ఉండి ప్రజాసేవ చేయండి

## మంత్రి శ్రీధర్ బాబు..

**కూకట్పల్లి మరో ఉదయం న్యూస్:**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు, ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుర్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ను దాదాపుగా 200 మందితో మర్యాదపూర్వకంగా రాష్ట్ర సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం శాలువ లతో సత్కరించారు. మంత్రి వారికి ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. పార్టీ నీ మరింత అభివృద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృషిచేయాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతి శ్యాంసుందర్, పి నాగిరెడ్డి సతీష్ రెడ్డి యాదగిరి నాగరాజు తూము వేణు తూము సంతోష్ , సయ్యద్ బాబు, కుక్కల రమేష్ ,ప్రవీణ్ కృష్ణ, రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్ ,సతీష్ గౌడ్, పల్లపు వేణు, నరసింహ యాదవ్ , గంధం రాజు ,మల్లికార్జున యాదవ్, పుష్ప రెడ్డి, రజిత రమాదేవి, జ్యోతి, మారుతి, జోజమ్మ ,భారతమ్మ, విజయలక్ష్మి , కృష్ణవేణి, కుసురు, అంజద్ , మోహిజ్, జాంగిర్, పలువురు నేతలు పాల్గొన్నారు



# ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన తోటకూర వజ్రేష్ యాదవ్

**మరో ఉదయం/జవహర్ నగర్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మూడోవ డివిజన్ కార్పొరేషన్ లో నిర్వహించినట్టువంటి ప్రజా పాలన కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అందరికీ అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సీనియర్ నాయకులు కరింగుల శంకర్ గౌడ్, కలేపల్లి సదానంద్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాలుగవ డివిజన్ ఇన్చార్జి కాయిత రాజు, మూడోవ డివిజన్ ఇన్చార్జి శ్రావణ్, అనిల్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హెూంమంత్రి తానేటి వనిత

**రాజమహేంద్రవరం బ్యూరో డిసెంబర్ 31 మరో ఉదయం**



నూతన సంవత్సరం - 2024ని పురస్కరించుకుని ప్రజలందరికీ రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం హెూంమంత్రి వారి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆమె అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని.. ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని హెూంమంత్రి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగాలని.. దేశానికి ఆదర్శంగా నిలుస్తూ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగాలన్నారు. రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన పయనింపజేసేందుకు జగనన్నకు భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని హెూంమంత్రి తానేటి వనిత కోరుకున్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి.

## పరిగి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి. భాస్కర్.

**(కులకచర్ల : డిసెంబర్ 31(మరో ఉదయం**



పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి మలివిడత మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని పరిగి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి.భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మరో ఉదయం ప్రతినిధితో మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, టి ఆర్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్గా మంచి వైద్యుడిగా పేరుగాంచిన పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని భాస్కర్అన్నారు. కొన్ని సంవత్సరాల నుండి పరిగి నియోజకవర్గ ప్రజలకు తనను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి సేవచేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో తన ప్రాణాన్ని లెక్కచేయకుండా నిరాహార దీక్ష చేపట్టిన మహా నాయకుడు రామ్మోహన్ రెడ్డి అని అన్నారు. వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనంచేసినంతవరకు పోరాటం చేసిన గొప్ప ఉద్యమకారుడు ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి మలి విడత మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని సోషల్ మీడియా కన్వీనర్ పి.భాస్కర్ అన్నారు.

# కొల్చారం మండల ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన...

## మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు

## మేఘమాల సంతోష్ కుమార్..

**మరో ఉదయం( ప్రతినిధి, న్యూస్):-డిసెంబర్31**



మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకుడు మేఘమాల సంతోష్ కుమార్ మెదక్ జిల్లా ప్రజలకు, కొల్చారం వరిగుంతం గ్రామ ప్రజలకు మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు మేఘమాల సంతోష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం ముగించుకొని 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మేఘమాల సంతోష్ కుమార్ తెలిపారు.



# కుమార్ బాబుకు నంది అవార్డు

## ఉత్తమ ప్రతి నాయకుడీ గా ఎంపిక

## కత్తిపూడి లో పలువురు కళాకారులు అభినందనలు

**శంఖవరం డిసెంబర్ 31 మరో ఉదయం**

కత్తిపూడి కి చెందిన రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం వైఎస్ కుమార్ బాబు కు నంది అవార్డు లభించింది. ఇటీవల గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో ఈనెల 23 నుండి 29 వరకు రాష్ట్ర చలనచిత్ర టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 22 వ నంది పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో కాకినాడ నుండి సీతారామనాట్యమండలి కూడా పోటీల్లో పాల్గొంది. పద్య నాటక విభాగంలో సీతా కళ్యాణం లో రావణబ్రహ్మగా నటించి ఉత్తమ ప్రతి నాయకుడిగా ఎంపికయ్యారని తెలిపారు. శంఖవరం మండలం కత్తిపూడి లో నివాసం ఉంటూ వృత్తి తో పాటు నాటక రంగంపై ఆసక్తితో పలు ప్రదర్శనలు చేపట్టేవారు. ప్రస్తుతం రిటైర్డ్ కావడంతో తన ఆసక్తిని మరింత పెంచుకొని ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కళాకారులు అవార్డు గ్రహీతను అభినందించారు గ్రామానికి మొదటిసారిగా అవార్డు తీసుకురావడం ఎంతో అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని కళాకారుడు ఇంధన సత్తి వీర్రాజు ఆకాంక్షించారు.. రిటైర్డ్ పి ఎస్ హెచ్ ఎం శ్రీ వై ఎస్ కుమార్ బాబు మాట్లాడుతూ తొలి ప్రయత్నం లోనే తనకు అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అవార్డు తనకు ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని నెలకొల్పిందని సాటి కళాకారులు ఆదరణతో మరెన్నో పోటీల్లో పాల్గొంటానని పేర్కొన్నారు



మరో ఉదయం

# భీమ్ కోరెగావ్ యుద్ధ పోరాట యోధులకు బహుజనులు నిజంగా వారసులా

వాస్తవికత చరిత్ర ఆధారంగా మూలవాసులందరూ భీమ్ కొరెగావ్ వారసులే అని గర్వంగా చెప్పుకోవచ్చు, కానీ 206 సంవత్సరాల తర్వాత కూడ ప్రస్తుతం భీమా కోరేగా వారసులమని చెప్పుకుంటున్న వారు ఆ సామాజిక పోరాటాన్ని మర్చిపోయినప్పుడు వారు ఏవిధంగా భీమ్ కొరెగావ్ వారసులవుతారు?

సామాజికంగా పోరాట స్పృహ లేనప్పుడు ఆయా సంస్థలు, అయా ప్రజా సంఘాలు ఏ విధంగా భీమ్ కొరెగావ్ వారసులమని గర్వంగా ఎలా చెప్పుకుంటారు?

18వ శతాబ్దం నాటికే ఉన్న అత్యంత ఘోరమైన అంటరానితనం, కనీస మానవ హక్కులు సాధించడానికి మానసికంగా, శారీరకంగా ధృఢత్వం కలిగిన మహర్ సైనికులు బల ప్రయోగం ద్వారా అధిక సైనిక సంఖ్యా బలం కలిగిన వాళ్లను, అణగదొక్కబడిన అల్ప సంఖ్యా సైనిక బలం కలిగిన వాళ్లు కేవలం 50 మంది బలిదానం చేసి తమ హక్కులను కాపాడుకోగలిగారు.

మహర్ సైనికులు చేసిన ఆనాటి వీరోచితమైన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోలేని నేటి సామాజిక కార్యకర్తలు పెయిడ్ ఆర్టిస్టులుగాను, వైయస్సార్సీపీ గెలిపించడానికీ, తెలుగుదేశాన్ని గెలిపించడానికి, చాణిక్యుని కపట నీతిని ప్రదర్శిస్తూ మనువాదుల ద్వారా తమకు వస్తున్న ఆర్థిక బలాన్ని పెంచుకోవడానికి, స్వపక్షంలోని ఓట్లను చీల్చడానికి రకరకాల కుయుక్తులు నిరంతరం చేస్తూనే ఉన్నారు.

మొన్నటి వరకు మనువాద పార్టీలకు పాలేర్లుగా పనిచేసిన వారు, అకస్మికంగా తమ రూటును మార్చుకొని, బానిసత్వానికి సింబల్ అయినా తమ చెంచాతత్వాన్ని భుజాన్న వేసుకొని ఎక్కడైతే తమకు రాబడి ఎక్కువగా ఉంటుందో ఆ పొట్టలోకి చీమలు చేరిపోతున్నాయి. ఇంతకంటే మంచి తరుణం లేదనే గంపెడాశతో తట్టా బుట్టా సర్దుకొని మనవాద పార్టీలకు భాజాబంత్రీలు వాయించడానికి వెళ్ళిపోతున్నారు.

"చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోకపోవడంతో, ఆ చరిత్రే మరల ఒక గుణపాఠం నేర్పుతుంది."

పీష్వాలు 200 సంవత్సరాలు క్రితం భౌతికంగా వేదించడమే కాకుండా మనిషిని మనిషిగా గౌరవించేవారు కాదు. ప్రస్తుత మనువాద ఆధునిక పీష్వాలు కూడా పీడిత కులాల అభివృద్ధిని అడ్డుకొనడమే కాకుండా దేశ సంపదను లూటీ చేస్తున్నప్పుడు కనీసం బాబాసాహెబ్ కల్పించిన ఓటు హక్కు ద్వారా మన ఓటును మనకే వేసుకొని ఆ పోరాటాన్ని విజయవంతంగా ఎందుకు మార్చలేకపోతున్నామో ఇప్పటికైనా ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది.

1818 మహర్ రెజిమెంట్కు చెందిన 500 మంది సైనికులు 28,000 మంది పీష్వా బ్రాహ్మణులను మట్టుబెట్టడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను కొంతమేర కాపాడు కోగలిగారు.

సారనాథ్ లో తథాగతడు బుద్ధుడు తన మొదటి ఉపన్యాసం చేసినప్పుడు అరుగురు మాత్రమే ఉన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిగా బుద్ధుడు చేసిన సామాజిక-పోరాటం ద్వారా పెద్ద సామాజిక విప్లవం ఏర్పడింది.

బహుజన బిక్కువులు, సాధువులు నాయకత్వం వహించిన మొదటి సామాజిక ఉద్యమం ద్వారా చంద్రగుప్త మౌర్య, అశోక్ సామ్రాట్, బృహద్రద్ వరకు మూలవాసుల పాలన కొనసాగింది.

చత్రపతి శివాజీ మహారాజ్ మరియు పీడిత కులాల మధ్య సంబంధం:

చరిత్రపై ఆసక్తి మరియు జ్ఞానం లేకపోవడం వల్ల లేదా అనవసరమైన మరియు అదనపు ప్రాముఖ్యత మరియు మన కులాలు మరియు మతాల గురించి గర్వపడటం వల్ల కావచ్చు. ఈ కారణంగా కొందరు రాజకీయ నాయకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ను కేవలం మరాఠా (మరాఠా జాతి) రాజుగా చిత్రీకరిస్తున్నారు.

శివాజీ తండ్రి, షాహాజీ భోంస్లే కుంబీ కులస్తుడు, దక్కన్ సుల్తానేట్కు సేవ చేసిన మరాఠా జనరల్. అతని తల్లి జిజాబాయి యాదవ, సైనిక శిక్షణ పొందిన మరియు బాగా చదువుకున్న వ్యక్తి. ఛత్రపతి శివాజీ మహారాజ్ సెక్యులర్ రాజు అని వారు చెప్పరు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ లౌకిక రాజు. అతని సైన్యం మరియు మంత్రివర్గంలో అన్ని కులాలు మరియు మతాల నుండి చాలా మంది ఉన్నారు. సిద్దినాక్ మరియు రైనాక్ (%బాజ% కమ్యూనిటీ నుండి), బహిర్జి నాయక్ (రామోషి కమ్యూనిటీ), జీవ మహల, మైనక్ భండారీ, దౌలత్ ఖాన్, సిద్ధి హిల్, సిద్ధి వహ్వా మరియు చాలా మంది. అంటరానితనాన్ని నిర్మూలించి, ప్రజలందరికీ (కులాలు మరియు మతాలను పరిగణనలోకి తీసుకోకుండా) సమానత్వం మరియు న్యాయం అందించే మొదటి వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ కావచ్చు.

మన చరిత్రను మనం రాసిందే చదవాలి.మన కులాలకు, మతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకూడదు. ఏ రాజకీయ నాయకుడిని గుడ్డిగా నమ్మకూడదు.

ఛత్రపతి స్వరాజ్యం నా కళ్ల ముందు ఉన్నందున రాజ్యాంగాన్ని రచించడంలో పెద్దగా ఇబ్బంది పడలేదు.

-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.

మహాత్మా పూలే ఛత్రపతి శివాజీ మహారాజా ప్రగతిశీల భావజాలాన్ని అంగీకరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా పూలే యొక్క ప్రగతిశీల ఆలోచనలను అంగీకరించారు. అతను తన సూత్రాలపై పనిచేశాడు.

చత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా పూలే మరియు బి.ఆర్. అంబేద్కర్ ముగ్గురూ ప్రగతిశీల, సామ్యవాది, కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం, సౌభ్రాతృత్వానికి బలమైన మద్దతుదారులు.

అందుకే మహాత్మా పూలే మరియు శివాజీమహారాజుల ఫోటోలను భీమ్‌జయంతి సందర్భంగా అంబేద్కర్‌తో పాటు ఉంచాలి. వారు తమ జీవితంలో న్యాయం కోసం పోరాడారు. వారు స్వేచ్ఛ మరియు సమానత్వం కోసం నిలబడ్డారు. ఈ ఆదరణీయ వ్యక్తులు చాలా స్ఫూర్తిదాయకం. నేటి యువతకు నిజంగా వారి ఆలోచనా విధానం అవసరం.

మహారాష్ట్ర ఎస్సీలకు బీసీలకు మధ్య ఉన్న గాఢమైత్రిని ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్, బిజెపి శివసేన హిందూ మతతత్వం ద్వారా విద్వేషపూరిత రాజకీయాలను చేస్తున్నాయి. భీమా కొరేగావ్ రెండు వందల సంవత్సరాల ఉత్సవాలలోని అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కుట్ర ప్రధాన కారణం.

మూల భారతీయులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తమ మూలాలు ఒక్కటే అనే విషయం పూర్తిగా తెలిసిపోయినప్పుడు మైనారిటీ యురేషియస్ జాతులైన బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియలను ఎక్కడ ఈ దేశం నుండి వెళ్ళగొడతారు అనే అభద్రత భావంతోనే ఆర్ఎస్ఎస్ నిరంతరము హైపర్ యాక్టివిటీగా మత కుల స్వభావాలను ఉపయోగించి నిరంతరం మూల భారతీయుల ఐక్యతకు చిచ్చు పెడుతుంటాయి. ఈ మూల కారణాన్ని చేదించ గలిగినప్పుడే, ఆది భారతీయుల విమోచన జరగదు.

విమోచనకు ప్రతిబంధకాలైన ఆధిపత్య కులాల తొత్తులను బహిష్కరించవలసినదే!

ఆధిపత్య కులాల వేదికలపై నుండి, వారి నిత్యం ఇచ్చే కుక్క బిస్కెట్లకు ఆశపడే అసమర్థుల వలన సామాజిక వినాశనం జరుగుచున్నది.

1. 30 సంక్షేమ స్కీములు రద్దు చేసినప్పటికీ, నవరాత్నాల ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అందుతున్న ప్రయోజనమే ఎక్కువని జూపూడి హితబోధ అత్యంత అరాచకమైనది. అయ్యా జూపూడిగారు, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానందగారు ఎస్సీ కార్పొరేషన్ గురించి ఏమి చెప్పారో ఒక్కసారి బుర్ర పెట్టండి. అది మీ బుర్రకు పట్టిన ఆదిపత్య భావజాల రోగాన్ని మరొకసారి అంబేద్కర్ భావజాలంతో శుద్ధి చేసుకోండి.

2.బతుకు తెరువు కోసం క్రైస్తవం ద్వారా జీవితాన్ని ప్రారంభించిన మహాసేన రాజేష్, వైసీపీలో చేరి ప్రయోజనం పొందిన తర్వాత అక్కడ బెడసి కొట్టి, తెలుగుదేశం, జనసేన ఆదిపత్య కుల పార్టీల అండదండలతో వంచనతో కూడిన విశ్లేషణ చేస్తూ అపర మేధావులాగా బాబాసాహెబ్ రచనలనే తప్పు పట్టటం అత్యంత నీచత్వానికి దారితీసింది.

3.నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ నిరంతరం పాలకూలాలను సమర్థిస్తూ ఉంటాయి. వారి ఆర్థిక కార్యాకలాపాలను అర్థం చేసుకుంటే, ఎవరికోసం వారు కార్యక్రమాలు రూపొందిస్తున్నారో స్పష్టంగా అవగాహన అవుతుంది. కేవలం కమ్మ,రెడ్డి చానల్స్ లో కూర్చుని మాట్లాడినంత మాత్రాన మేధావులు అనుకుంటే చాలా పొరపాటు. మీరు పీడిత కులాలను ఆదిపత్య భావజాల ప్రకారంగా పాలక కలాలకు తాకట్టు పెట్టడం అవుతుంది.

4.సామాజిక పోరాటాలను బతుకుతెరువుగా మార్చుకున్న కొంతమంది యువకులు, తమకు వివిధ కార్పొరేషన్ నుండి లోన్లు వస్తాయనే భ్రమలోనూ, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లో తమ మాట చెల్లుబాటు అవుతుందనే అపోహలోను కొన్ని సంస్థలలో చేరి ఆ సంస్థలను బలోపేతం చేశారు. ఏ ప్రజా సంఘం అయితే అటు




టిడిపి పాలనలోగాని, ఇటు వైసిపి పాలనలోగాని జరుగుతున్న సామాజిక విధ్వంసకర అంశాలకు వ్యతిరేకంగా పోరాటం చేయదో అవే పాలక కులాల చెంచా సంస్థలు. అలాంటి తొత్తు సంఘాలు యువతలోని పోరాట స్పృహను పూర్తిగా చంపివేశాయి.

భీమా కోరేగావ్ వారసులమని చెప్పుకునే వారు ప్రభుత్వం నిర్లజ్జగా, భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం చేసి 30 సంక్షేమ స్కీములు రద్దు చేస్తే యువత ఎందుకు ప్రతిఘటించకుండా మిన్నకు ఉండిపోయింది దానికి కారణాలేంటో సమాజం ఇప్పటికైనా ఆలోచించాలి. దేశంలో మోదీ ప్రభుత్వ విధానాల ద్వారా దేశ సంపద మొత్తాన్ని పెద్ద ఎత్తున లూటీ చేస్తుంటే ఎందుకు తిరుగుబాట్లు రావడం లేదో ఆలోచించాలి? యువత నిజాయితీ, నిబద్ధతతో, అంకితభావంతో కూడిన నాయకులను బలపరచండి. ఆ సంస్థలలో పని చేయండి.



**బేతాళ సుదర్శనం**

**భారతీయ బౌద్ధ మహాసభ,**

**సమతా సైనిక దళ్,ఆంధ్ర ప్రదేశ్**

**రాష్ట్ర అధ్యక్షులు.**

**9491556706**

# జనవరి 1 వద్దు ఉగాది ముద్దు సమంజసమేనా...?

## విదేశీ సంస్కృతి వద్దు - స్వదేశీ సంస్కృతి ముద్దు

ఈ తరహా నినాదాలు... కొండకచో కూతలు ఈ మధ్య ఎక్కువయ్యాయి. తరాల సాంప్రదాయాలను, ప్రాచీన సంస్కృతులను కాపాడుకోవడం, సందర్భాన్ని బట్టి గుర్తు చేసుకోవడం అవసరమే కానీ కొత్తదంతా రోత, పాతదంతా ఘనత... అని కూసే వాళ్ళతోనే అసలు తంటా.

తలకు వేసే రంగుల్నీ, ముఖానికి పూసే పౌడర్లనీ, ఒంటికి అద్దే అత్తర్లనీ, ఎగేసి తొడిగే ప్యాంట్లనీ, సమస్త వాహనాలను, ఆధునిక సౌక్యాలను వదిలేసి, కిందా మీదా జులపాలు పెంచేసి, కాళ్ళకు ఆకులు చుట్టేసి, గోచీ కట్టుకు తిరగాలేమో ఇకపై అంతా.నిస్సిగ్గుగా ఆధునిక యంత్రాలను, పాశ్చాత్య ఆవిష్కరణ లను, సామాజిక మాధ్యమాలను విరివిగా ఉపయోగించుకునే ఈ బ్యాచ్... గత కాలమంతా అద్భుతమని, ఘన సంస్కృతి అని... శొంఠి పిక్కని, ఉర్ల గడ్డని... ఊదరగొడతారు కానీ, సంస్కృతి అనేది నిరంతర ప్రవాహమని, అది కాలానుగుణంగా, అవసరాలకు అనుగుణంగా నిరంతరం మార్పు చెందక తప్పదని గుర్తించ నిరాకరిస్తారు.మనగలిగినదీ...కాలానికి నిలబడ గలిగినదీ... నువు పొమ్మన్నా పోదు... అంటాడు కవి దేవరకొండ బాల గంగాధర తిలక్.

**అలాంటిదే ఈ జనవరి 1 కూడా.**

చాలా మంది జనవరి 1 ని ఆంగ్ల నూతన సంవత్సరం అని, బ్రిటీష్ వారి వలస చిహ్నమని అనుకుంటారు. అది సరి కాదు. ప్రస్తుతం మనం వాడుతున్న కాలెండర్ కు ఇంగ్లీష్ వారికి సంబంధంలేదు. 16వ శతాబ్దంలో అప్పటివరకు వాడుతున్న జులియన్ కాలెండర్లోని లోపాలను సరిదిద్దుతూ, ఇటలీకి చెందిన పోప్ గ్రేగరిన్ 13 అనే అతను ప్రస్తుత కాలెండర్ ను రూపొందించారు. ఇతను ఇటలీకి చెందినవాడు.ఇటలీ వారు ఇంగ్లీష్ వారు కాదు. పోప్ గ్రేగరిన్ 13 రూపొందించిన క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరిగే వాస్తవ కాలానికి చాలా దగ్గరగా ఉండటం వలన ప్రపంచం మొత్తం దానిని ఆమోదించింది. ప్రపంచ కార్య కలాపాలన్నీ ఈ కాలెండర్ ఆధారంగానే జరుగుతున్నాయి. కీలకమైన విషయం ఏమంటే, ఈ కాలెండర్ భూభ్రమణ సమయానికి దాదాపు ఖచ్చిత సమయం చూపుతూ తయారు చేయబడినది. అందువలన జనవరి 1 భారత్ తో సహా ప్రపంచదేశాల సంవత్సరాదిగా పరిగణించ బడుతోంది.

**మనం నిత్య జీవితంలో దీనినే అనుసరిస్తున్నాం.**

సంవత్సరానికి 365 రోజులు, 12 నెలలు, నెలకు 4 వారాలు, వారానికి 7 రోజులు, రోజుకు 24 గంటలు, గంటకి 60 నిమిషాలు, నిమిషానికి 60 సెకండ్లు ... అని అనునిత్యం వల్లే వేస్తున్నాం.

**దీనిని విస్మరించి ఉగాదికి ముద్దిచ్చే వాళ్ళు**

మనదేశం మొత్తానికి ఉగాది ఒకేరోజున జరుగుతుందా అనేది ఆలోచించాలి.కేరళ సంవత్సరాది ఒకటి ... తెలుగు వాళ్ళది మరొకటి ... తమిళులది మరోరోజు ...

గుజరాత్ లో ఒకటి .. ఉత్తరప్రదేశ్ లో ఇంకొకటి ...

**ఇలా మనకు అనేక ఉగాదులు... అనంత ఉషస్సులు.**

ప్రకృతి పోకడలకు అనుగుణంగా, తరాలుగా జరుపుకునే ఉగాదులను ఆచరిస్తూనే, ఆస్వాదిస్తూనే, ప్రపంచ పోకడకు అనుగుణంగా, నిత్యజీవితంలో ఉపయోగిస్తున్న క్యాలెండర్ కు అనుగుణంగా నూతన సంవత్సర వేడుకగా జనవరి 1 ని జరుపుకుంటే తప్పేమిటి? దాని వల్ల ఈ సంస్కృతీ పరిరక్షకులకు వాటిల్లే ముప్పేమిటి?

అలాగని తాగి తూలడం, వెర్రి కేకలు పెట్టడం, రోడ్లపై చిందులేయడం, అసాంఘిక కార్యక్రమాలు చేయడం సమంజసం కాబోదు. పైగా చట్ట విరుద్ధం, శిక్షార్హం కూడా.

కనుక హద్దుల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరుతూ...

2024 నూతన సంవత్సర శు భాకాంక్షలతో....టీ.వీ.రావు




# ఫిల్మ్ అసోసియేషన్ సేవాభావం

**అమలాపురం,డిసెంబర్31,మరో ఉదయం**

కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ సభ్యులు డిసెంబర్ 31సెలబ్రేషన్స్ సరికొత్త ఆలోచనతో సేవా కార్యక్రమాల ద్వారా జరుపు కున్నారు.గ్రూప్ సభ్యులందరూ కలిపి 25వేల రూపాయలు కలెక్ట్ చేసుకుని రైస్ బాగ్స్,కిరాణా వస్తువులు,స్వీట్స్,వెజిటబుల్స్ ను అమలాపురంలో గల కామాక్షి పీఠం,హరి మనోవికాస కేంద్రంలో, లూయి అంధుల పాఠశాలకు అందించారు.కోనసీమ ఫిలిమ్ అసోసియేషన్ అధ్యక్షుడు గనిశెట్టి రమణ లాల్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మా మెంబెర్స్,నటులు గుర్రం రామకృష్ణ,వీరభద్ర రావు, వేమూరి రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో సభ్యులు ఎరుబండి చంటి,నామన దుర్గా రావు,డాన్స్ మాస్టర్ నరేంద్ర,గొల్ల కోటి హరి,జూనియర్స్ దుర్గారావు, మట్టపర్తి శీను,సుదర్శన్,ఐడియా మూర్తి,తడాలమూర్తి,శ్రీనివాస్ సూర్య,అయ్యల నాగ శ్రీనివాస్, చిన్న దుర్గారావు కృష్ణమోహన్, దాస్,మురళి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి సహకారం అందించిన తోట శ్రీను ,ఫైట్ మాస్టర్ డ్రాగన్ ప్రకాష్ , అమలాపురం నాగు ,మేడిది నాగేంద్ర , కుడుపూడి శ్రీనివాసరావు ,రకుల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు కోయ యూత్ సహాయం

**రాజవొమ్మంగి, డిసెంబరు 31, మరో ఉదయం**

రాజవొమ్మంగి మండలం లో లాగరాయి గ్రామంలో డిసెంబరు 28తెదీన విద్యుత్ ప్రమాదం లో పొట్టబోయిన మారయ్య, పొట్టబోయిన నూకరాజు లకు చెందిన రెండు తాటాకు ఇల్లు కాలిపోయి కట్టుబట్టలతో గిరిజన కుటుంబాలు మిగిలారు.ఆదివారం లాగరాయి కోయ వీధి యూత్ అధ్వర్యంలో 200కిలోలు బియ్యం, బట్టలు, గిన్నెలు, వంట సామానులు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు వైస్ ప్రెసిడెంట్. పండ నరేష్, పొట్టబోయిన మంగరాజు, పి .రాంబాబు, పూసం .సత్యనారాయణ, పి . శ్రీనువాసు దొర వార్డ్ మెంబెర్స్ ( చోడి. లీలావతి, చోడి. మనమ్మ ), వాలంటీర్స్ సత్తిబాబు , ప్రసాద్ పాల్గొన్నారు. ఇళ్లు నిర్మించుకోవడానికి తమవంతు సహకారాన్ని అందించి ఆదుకుంటామని పెద్దలు చెప్పడం జరిగింది.



# సినీ నటి జయప్రదకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**ఉత్తర ప్రదేశ్:డిసెంబర్ 31(మరో ఉదయం)**



మాజీ ఎంపీ, సీనియర్ నటి జయప్రదపై ఉత్తరప్రదేశ్ రాంపూర్ కోర్టు నాన్ బెయి లబుల్ వారెంట్ జారీ చేసింది.2019లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిం చిన కేసులో న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలిచ్చింది. విచారణకు హాజరు కావా లని కోర్టు పలుమార్లు జయ ప్రదకు నోటీసులు ఇచ్చినా ఆమె హాజరు కాలేదు.దీంతో న్యాయస్థానం జయ ప్రదపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. జనవరి 10లోగా కోర్టు ముందు ప్రవేశపెట్టా లని పోలీసులను ఆదేశించింది.

# యువతను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

## యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి

**అమలాపురం టౌన్ డిసెంబర్ 31, మరో ఉదయం**



కొత్తపేట లో రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని నమ్మించి మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి , రాష్ట్ర యువత జీవితాలతో ఐదేళ్లపాటు అట్లాడుకున్న ముఖ్య మంత్రి జగన్ అధికారంలోకి రాక ముందు ఉద్యోగాల విప్లవం అని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ నిలువుగా ముంచాడు అన్నారు. లక్ష ల రూపాయల ప్రజధనాన్ని తన సొంత మనుషులకు జీతాలుగా ఇచ్చేందుకు సలహాదారులను నియమించుకోవడంలో ఉన్న శ్రద్ధ.. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో లేదు అని జేపీ అన్నారు.రాష్ట్రంలో వేలాదిగా కాళీ ఉన్న డీఎస్సీ పోస్టుల భర్తీ గురించి ప్రస్తావనే లేదు. 2024 జనవరి 1వ తేది రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండరు విడుదల చేయకపోతే భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతతో కలిసి రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు మిట్టా వంశీ ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రిని హెచ్చరిస్తున్నాము అన్నారు.

# ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు..

**కోనసీమ బ్యూరో డిసెంబర్ 31, మరో ఉదయం**

లోక కళ్యాణం కోసం ప్రతీ ఇంటికీ అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేస్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అయోధ్య రామమందిరం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అక్షింతలను ట్రస్టు బోర్డు దేశమంతా పంపిణీ చేసిందన్నారు. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఇతర ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ అక్షింతలు పంపారన్నారు. వాటిని జనవరి 1 నుంచి ప్రారంభించి 15 వరకు పంపిణీ చేస్తారన్నారు. అవే అక్షింతలు మండపేట కూడా వచ్చాయని అయోధ్య బాల రాముడి పాదాల చెంత నుంచి వచ్చిన అక్షింతలను కామాక్షి లలితా గ్రూపు సభ్యులు కోన ఉషాకుమారి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తారని తెలిపారు. కామాక్షి ఏకాంబ్రేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం ఉదయం నుంచి పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు. శ్రీరామ తీర్థ ట్రస్టు రామమందిర నిర్మాణానికి విరాళాల సేకరణ లక్ష్యాన్ని మించి పనిచేసి 3రెట్లు అధికంగా వసూలు చేసి 3900 కోట్లు విరాళాలు సేకరించడం గొప్ప విషయమన్నారు. అందులో కామాక్షీ లలితా గ్రూప్ కూడా పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. హిందువులు రామ భక్తులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అయోధ్య నుంచి ఎంతో పవిత్రంగా వచ్చిన అక్షింతలను తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. 5శతాబ్దాల క్రితం కూల్చబడిన ఆలయం తిరిగి పునర్నిర్మించబడి జనవరి 22 న ప్రారంభం అవుతుందన్నారు. ఆ రోజున హిందువులు రామ భక్తులు అందరూ ప్రతీ ఇంటి వద్ద పూజలు నిర్వహించి సాయంత్రం ఇంటి ముందు దీపాలు వెలిగించాలని ట్రస్టు బోర్డు కోరిందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో మండపేట నియోజక వర్గ ప్రజలంతా భాగస్వాములై రామ భక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు

మరో ఉదయం

# సినిమా వార్తలు

## 'అమర్-ప్రేమ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

**శీనా చోహన్**

అమర్-ప్రేమ్ చిత్రంలో నటించిన శీనా చోహన్

2024లో విడుదల కానున్న చిత్రం

తొలుత జాతీయ, అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శన

ఆపై థియేటర్లలో విడుదల

త్వరలో తెలుగులోనూ నటించనున్న శీనా

ఓటీటీల్లో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న నటి

ప్రముఖ నటి శీనా చోహన్ తన నూతన చిత్రం 'అమర్-ప్రేమ్' పూర్తి చేసి విజయవంతంగా 2023 ఏడాదికి గుడ్ బై చెప్పనున్నారు. ముక్కోణపు ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కించిన 'అమర్-ప్రేమ్' వచ్చే ఏడాది ప్రపంచ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడానికి సిద్ధంగా ఉంది.

జాతీయ అవార్డు, ఫిలింఫేర్ అవార్డు అందుకున్న సువేందు రాజ్ ఘోష్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తొలుత జాతీయ, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత థియేటర్లలో విడుదల కానుంది.

దీనిపై కథానాయిక శీనా చోహన్ మాట్లాడుతూ... "ఈ చిత్రంలోని పాత్ర నా హృదయానికి దగ్గరైంది. జాతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శనలు త్వరలో ప్రారంభమవుతాయి, ఆ తర్వాత థియేట్రికల్ విడుదల ఉంటుంది. ఇది ఒక భావోద్వేగ ప్రయాణం" అని చెప్పుకొచ్చారు. శీనా చోహన్ త్వరలో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు జయరాజ్ దర్శకత్వం వహించిన 'ది ట్రైన్' అనే మలయాళ చిత్రం ద్వారా ఆమె తెరపైకి వచ్చారు. ఈ చిత్రంలో మమ్ముట్టి కథానాయకుడు.

నెట్‌ఫ్లిక్స్‌లో "యాంట్ స్టోరీ"తో ఆమె పెద్ద విజయాన్ని అందుకున్నారు. మోస్తోఫా సర్వర్ ఫరూకీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దుబాయ్, షాంఘై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శించారు. ఈ చిత్రానికి గాను శీనా చోహన్ ఉత్తమ నటిగా నామినేషన్ పొందింది.

శీనా త్వరలో టారన్ లెక్స్టన్ హాలీవుడ్ చిత్రం 'నో మాడ్'తో అందరినీ పలకరించబోతోన్నారు. ఒక నటిగా శీనా మంచి కథలను ఎంచుకుంటూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ఆన్ స్క్రీన్, ఆఫ్ స్క్రీన్‌లోనూ శీనా అభిమానుల్ని సంపాదించుకున్నారు.

తన సినిమాలతో, తన పాత్రలతో అందరి మనసుల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. ఢిల్లీ థియేటర్ ఆఫ్ ఆర్ట్స్‌లో ఆమె ఎన్నో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. జాతీయ అవార్డులు గెలుచుకున్న దర్శకుడు బుద్ధదేబ్ దాస్‌గుప్తా చేసిన ప్రాజెక్టులోని ఆమె నటనకు గానూ 'ఇట్ గర్ల్' అనే బిరుదు వచ్చింది. ఓటీటీలో మాధురీ దీక్షిత్, కాజోల్ వంటి ప్రముఖులతో నటించి శీనా తనదైన ముద్ర వేశారు.

బప్పాదిత్య బంధోపాధ్యాయ దర్శకత్వం వహించిన ఇండిపెండెంట్ ఫీచర్ ఫిల్మ్ 'జస్టిస్' రాబోయే సంవత్సరంలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ప్రదర్శితం కానుంది. 'ఎక్స్ మేట్స్'లో ఆమె నటనకు గానూ అవార్డులు గెలుచుకున్నారు.

ఆదిత్య ఓం దర్శకత్వంలో బయోపిక్ స్టార్ సుబోధ్ భావే సరసన కథానాయికగా హిందీ బయోపిక్ ఫీచర్ ఫిల్మ్ 'సంత్ తుకారాం' షూటింగ్ కూడా పూర్తి చేశారు. 2024లో శీనా నటించిన నాలుగు డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్ విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.



## 'నా సామిరంగ'... టైటిల్ సాంగ్ విడుదలైంది!

నాగార్జున హీరోగా నా సామిరంగ చిత్రం

నాగ్ సరసన కథానాయికగా ఆషికా రంగనాథ్

ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్న

కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ

జనవరి 14న విడుదల

మా జోలికొస్తే... మాకడ్డువస్తే...

మామూలుగా ఉండదు...

నా సామిరంగ...

ఈ గీత తొక్కితే... మా సేత సిక్కితే...

మామూలుగా ఉండదు... నా సామిరంగ...




...అంటూ కింగ్ నాగార్జున తన మిత్రబృందంతో కలిసి దుమ్మురేపే టైటిల్ సాంగ్ 'నా సామిరంగ' చిత్రం నుంచి తాజాగా విడుదలైంది. ఈ పాటలో నాగ్ తో పాటు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కూడా కనిపిస్తారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బాణీలకు, ఆస్కార్ విన్నింగ్ లిరిక్ రైటర్ చంద్రబోస్ సాహిత్యం అందించారు. "నా సామిరంగ" అంటూ ఎంతో హుషారుగా సాగే ఈ టైటిల్ సాంగ్ ను కీరవాణి తనయుడు కాలభైరవ, 'చిచ్చా' రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నా సామిరంగ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. నా సామిరంగ చిత్రంలో నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం 2024 జనవరి 14న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

## మహేష్ బాబుకు చుక్కలు చూపిస్తున్న ఆ ఒక్కడు.. ఎవరు?



మహేష్ బాబు ఫోకస్ మొత్తం ఇప్పుడు గుంటూరు కారం సినిమా మీదే ఉంది. త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తైపోయింది. దాంతో దుబాయ్ వెళ్లి హాయిగా యాడ్ షూటింగ్ చేసుకుంటున్నాడు సూపర్ స్టార్. అయితే గుంటూరు కారం సినిమాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడు మహేష్ బాబు. ఈయన ముందు సినిమా పెద్దగా ఆడలేదు. భారీ అంచనాల మధ్య వచ్చిన సర్కారు వారి పాట ఆబోవ్ యావరేజ్ దగ్గర ఆగిపోయింది. దాంతో గుంటూరు కారం సినిమాతో కచ్చితంగా సూపర్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు మహేష్.సంక్రాంతికి ఎంతమంది పోటీలో ఉన్నా కూడా సూపర్ స్టార్ సినిమాకు జరి బిజినెస్ మాత్రం మరో స్థాయిలో ఉంటుంది. అన్నింట్లోనూ గుంటూరు కారం సినిమాకే అగ్ర తాంబూలం ఇస్తున్నారు డిస్ట్రిబ్యూటర్లు. దానికి తోడు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఇప్పటివరకు మహేష్ బాబు చేసిన రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆకట్టుకోలేదు. అతడు, ఖలేజా రెండు కల్ట్ క్లాసిక్ సినిమాలు అనిపించుకున్నాయి.. కానీ బాక్సాఫీస్ దగ్గర మ్యాజిక్ మాత్రం చేయలేదు. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్ లాంటి మెగా హీరోలకు ఇండస్ట్రీ హిట్స్ ఇచ్చాడు త్రివిక్రమ్. నితిన్ లాంటి హీరోలకు కూడా కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. దాంతో మహేష్ బాబుకు కూడా బ్లాక్ బస్టర్ ఇవ్వాలని కలలు కంటున్నాడు మాటల మాంత్రికుడు. దాని కోసమే గుంటూరు కారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు.ఇదిలా ఉంటే ఈ సినిమాలో మహేష్ బాబు డాన్సుల విషయంలో వెనక్కి తగ్గేదే లేదు అంటున్నాడు. చాలా కాలంగా ఈయన సినిమాలలో డాన్సులు పెద్దగా కనిపించడం లేదు. స్టెప్పులు వేస్తున్నా కూడా ఏదో అలా అలా కానిచ్చేస్తున్నాడు కానీ.. ఒళ్ళు వంచి ఒకప్పట్లా మాత్రం ఇరగదీయడం లేదు సూపర్ స్టార్. సరిలేరు నీకెవరు, సర్కారు వారి పాట సినిమాలలో ఒకటి రెండు పాటల్లో స్టెప్పులు బాగానే వేసినా కూడా పూర్తిగా మాస్ మాత్రం కాదు. ఇక ఇప్పుడు గుంటూరు కారం సినిమాలో ఆ బాకీ మొత్తం తీర్చేస్తున్నాడు మహేష్. తాజాగా విడుదలైన కుర్చీ మడతపెట్టి అనే పాటలో మహేష్ బాబు స్టెప్పులు చూస్తుంటే వారెవా అనకుండా ఉండలేకపోతున్నారు అభిమానులు.ఈ విషయంలో కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఎక్కువ క్రెడిట్ తీసుకోవాల్సిందే. ఎందుకంటే మహేష్ బాబు సినిమాలకు ఆయన కొరియోగ్రఫీ చేయడం మొదలు పెట్టిన తర్వాతే డాన్సులలో వేగం పెరిగింది. ఇప్పుడు ఈ కుర్చీ మడతపెట్టి పాటలో అయితే మహేష్ స్టెప్స్ మరింత వేగంగా ఉన్నాయి. పైగా పక్కనున్నది శ్రీలీల కావడంతో ఆమెకు మ్యాచ్ అయ్యేలా మహేష్ కూడా రెచ్చిపోయాడు. ఇప్పుడు లిరికల్ సాంగ్ చూస్తుంటేనే ఈ రేంజ్ రెస్పాన్స్ వస్తుంది అంటే.. రేపు థియేటర్లలో పాట చూసేటప్పుడు అభిమానుల గోల ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. మొత్తానికి డాన్సుల విషయంలో మాత్రం మహేష్ బాబును బాగా ఇబ్బంది పెడుతున్నాడు శేఖర్ మాస్టర్. గతంలో లేనంతగా ఆయనతో స్టెప్పులు వేయిస్తున్నాడు.

Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com